# కిడ్నాప్

భీమరాజు వెంకటరమణ



కథ

సమయం రాత్రి ఒంటిగంట దాటింది.

నల్లగొండ ఊరి పొలిమేరలు దాటి వెళుతున్న నాకు లయబద్ధంగా నా బైక్ శబ్దం తప్ప మరేమీ వినిపించడం లేదు.

నిర్మానుష్యంతో కూడిన నిశ్శబ్దం. పున్నమి వెన్నెల విరగకాస్తోంది. ఆస్వాదిస్తూ బైక్ నడుపుతున్నాను.

"ఇప్పటికే బాగా ఆలస్యం అయింది కుమార్!, రాత్రికి ఇక్కడే పడుకొని ప్రొద్దుటే వెళ్ళరాదు?" అన్న స్నేహితుడి మాటలు, "పార్టీలో ఆలస్యం అయితే అక్కడే ఉండి ఉదయాన్నే రండి, అర్ధరాత్రి రిస్క్ తీసుకొని రాకండి" అన్న భార్య పద్మ మాటలు గుర్తుకొస్తున్నాయి.

"అప్పుడప్పుడూ వెళ్ళే తెలిసిన దారే కదా! నకరికల్‌కి గట్టిగా మరో అరగంట డ్రైవ్ చేస్తే చేరిపోవచ్చు" మనసులో అనుకుంటూ ముందుకు సాగాను.

అతుకులు గతుకులతో ఉన్న సన్నని తారురోడ్డు. నా ముందుగానీ వెనుకగానీ కనుచూపు మేరలో ఏ వాహనం ఆచూకీ లేదు. అంతకుముందు ఆ దారిలో చాలాసార్లు వెళ్ళినా రాత్రి పదిగంటలలోపే ఇంటికి చేరిపోవడం జరిగింది.

కానీ ఆరోజు సాయంత్రం స్నేహితుడు లలితాప్రసాద్ ఏర్పాటు చేసిన గెట్ టుగేదర్‌కి చిన్ననాటి స్నేహితులు చాలామంది రావడం వల్ల మాటల్లో పడి బాగా ఆలస్యం అయింది. ప్రొద్దుటే ఇంటి దగ్గర ముఖ్యమైన పనులున్నాయని అందరూ ఉండమన్నా వినకుండా మొండిగా బయలుదేరాను.

చందమామ నాతోనే ప్రయాణిస్తున్నట్లుగా ఉంది. వెన్నెల, ప్రశాంతమైన వాతావరణం ఆహ్లాదకరంగా ఉంది. కానీ మనసులో ఎక్కడో ఏదో అస్పష్టమైన అలజడి కలుగుతోంది, త్వరగా ఇంటికి చేరిపోవాలనిపిస్తున్నది.

బైక్ వేగం మరి కాస్త పెంచాను.

కాస్త దూరం వెళ్ళానో లేదో బైక్ కొద్దికొద్దిగా వేగం తగ్గుతూ కుదుపులతో ఆగిపోయింది.

"ఏమైయింది? పెట్రోలు అయిపోయిందా?" టాంక్ మూత తీసి దగ్గరగా చెవిపెట్టి బైక్ అటుఇటూ ఊపాను. పెట్రోలు ఉన్నట్లు శబ్దం వినబడుతోంది. మరేమైనట్లు?

కిక్ రాడ్ పదేపదే కొట్టాను, లాభం లేదు. బైక్ స్టాండు వేసి నీరసంగా నిట్టూరుస్తూ నిలబడ్డ నేను ప్రక్కగా కనబడ్డ దృశ్యం చూసి ఉలిక్కిపడ్డాను. రోడ్డుమీద నుండి దగ్గరగా కనబడుతున్న స్మశానం, తెల్లటి సమాధులు వెన్నెల్లో స్పష్టంగా కనబడుతున్నాయి. అటువైపు చూడొద్దనుకుంటూనే చూస్తూ నిలబడ్డాను.

చిన్నప్పుడు స్నేహితులతో పందెం వేసి అర్ధరాత్రి పన్నెండు గంటలకి స్మశానానికి వెళ్ళి పది నిమిషాలు అక్కడ కూర్చొని వచ్చి అందరిచేత శభాష్ అనిపించుకున్న సంఘటన గుర్తుకొచ్చింది. అప్పుడు వయసు పదిహేను సంవత్సరాలు, ఇప్పుడు అంకెలు తిరగబడ్డాయి. అప్పుడు భయం తెలియని వయసు ఇప్పుడు అదే భయాన్ని భరించలేని మనసు.

చిన్నగా గాలి వేగం పెరుగుతోంది. స్మశానం వెనుక భాగంలో ఉన్న మర్రిచెట్టు కొమ్మలు గాలికి ఊగుతున్నాయి. అందులో చివరి కొమ్మ ఒకటి మనిషి ఆకారంగా మారి చేతులూపుతూ నన్ను పిలుస్తున్నట్లుంది. గుండె జల్లుమన్నది.

వెనుక ఏదో సరసరమనే సవ్వడి. ఉలిక్కిపడ్డాను. ఎవరైన వచ్చి నా వెనుక నిలబడ్డారా? లేక పాము లాంటిదేదైనా వెళుతున్నాదా? వెనక్కు తిరగాలంటే భయమేసింది. అప్పటికే గుండెలో మొదలైన దడ క్రమేపీ పెరుగుతున్నది. ధైర్యాన్ని కూడగట్టుకుని ఊపిరి బిగబట్టి మెల్లగా వెనుకకు తిరిగి చూసాను. ఎండుటాకులు గాలికి దొర్లుకుంటుపోతున్నాయి. ఊపిరి పీల్చుకున్నాను.

అంతలో చల్లటి హాయిగొలిపే గాలి కాస్తా హఠాత్తుగా చలిగాలిగా మారిపోవడం గమనించాను. దూరాన తళుక్కుమంటున్న మెరుపులు. ఆకాశంవైపు పరీక్షగా చూసాను. నాలుగువైపుల నుండి వస్తున్న మబ్బులు చంద్రుణ్ణి కిడ్నాప్ చేస్తున్నట్లుగా ఉంది. వెన్నెలంతా మాస్తుండగానే మాయమైపోతోంది.

బైకును మెల్లగా నడిపించుకుంటూ పోవడం మొదలుపెట్టాను. కానీ నాలో ఆలోచనలు మాత్రం శరవేగంతో పరిగెడుతున్నాయి, మరో కిలోమీటరు పోతే సూరారం గ్రామం వస్తుంది, అక్కడ స్నేహితుడు శంకర్ ఉన్నాడు, తెల్లవారిం దాకా వాళ్ళింట్లో ఉండి వెళ్ళొచ్చు.

కానీ అక్కడివరకూ బైకు నెట్టుకుంటూ పోవడం నా వల్ల అయ్యేట్లు లేదు. పోనీ శంకర్‌కి ఫోన్ చేస్తే? వెంటనే సెల్ తీసి అతని సెల్‌కి కాల్ చేసాను, స్విచ్ ఆఫ్ అని మెసేజ్ వస్తున్నది, అతని లాండ్‌లైన్ నంబరు తెలియదు.

ఇంటికి ఫోన్ చేద్దామనే ఆలోచన కూడా వచ్చింది. పద్మని అనవసరంగా భయపెట్టినట్లవుతుందేమో? అయినా ఆమె ఇంత రాత్రి ఏం చెయ్యగలదు? గాభరాపడటం తప్ప? ఒకవేళ పక్కింటి వాళ్ళను సాయం అడుగుతుందేమో! ఫోన్ చేసాను, సిగ్నల్ అందటం లేదు.

ఇప్పుడేం చెయ్యాలి? దిక్కుతోచని స్థితి.

బైకుని బలవంతంగా నడిపించుకుంటూ వెళుతున్నాను. ఎదురు గాలి తాకిడి పెరిగింది. సన్నగా చినుకులు మొదలైనాయి. దూరంగా పెద్దపెద్ద మెరుపులు ఆ వెంటనే ఫెళఫెళా అని ఉరుములు. సూదులు గుచ్చినట్లుగా చినుకులు ముఖం మీద తాకుతున్నాయి. రోడ్డు మసక మసకగా మాత్రమే కనబడుతున్నది.

నాలో శక్తంతా అయిపోయింది. బైకు స్టాండువేసి నిస్సహాయంగా చూస్తున్నాను. మళ్ళీ పెద్ద మెరుపు. ఆ కాంతిలో దూరంగా కనబడిన దృశ్యం చూసి ఆశ్చర్యపడ్డాను. తెల్లగా ఏదో వ్యాన్ రోడ్డుప్రక్కగా నిలబెట్టి ఉంది.

అది చూడగానే ప్రాణం లేచొచ్చింది. నీరసం నిరాశ ఎగిరిపోయాయి. బైక్ అక్కడే వదిలేసి చకచకా అడుగులు వేస్తూ అటుకేసి వెళ్ళాను.

వర్షం పెద్దదయింది. దాదాపు పూర్తిగా తడిసిపోయాను. ఎలాగైతేనేం అక్కడికి చేరాను. టాటా సుమో వ్యాన్. డోర్స్ అన్నీ లాక్ చేసి ఉన్నాయి. ముందు భాగం అద్దం మీద వర్షం నీరు పడుతుండటం వల్ల లోపల ఎవరైనా ఉన్నారా అని చూడటానికి కష్టంగా ఉంది. వ్యాను చుట్టూ తిరిగాను. అన్నీ నల్లటి అద్దాలు. ఏమీ కనబడటం లేదు. టపటపమని దానిపై కొడుతూ "లోపల ఎవరైనా ఉన్నారా?" తలుపు తీయండి" అని కేకలు పెట్టాను. సమాధానం లేదు.

కటిక చీకటి. మెరుపు మెరిస్తే తప్ప ఏమీ కనబడటం లేదు. మళ్ళీ వ్యాను ముందుకొచ్చాను. బాయినెట్ పైకెక్కి అద్దంపై పడుతున్న నీటిని చేత్తో అటు ఇటూ నెడుతూ మళ్ళీ మెరుపొచ్చేసరికి తీక్షణంగా లోపలికి చూసాను. అంతే! ఆ దృశ్యం చూసి ఆ! అంటూ వెనక్కి పడిపోయాను కాసేపు నోట మాట రాలేదు. కాళ్ళు చేతులు ఆడటం లేదు. లోపలెవరో కూర్చొని ఉన్నారు. మరెందుకు ఇందాక బదులివ్వలేదు?

వర్షం కాస్త తగ్గుముఖం పట్టింది.

ధైర్యాన్ని కూడగట్టుకున్నాను మళ్ళీ మెరుపు కోసం ఆగి లోపలికి చూసాను. అతని కళ్ళు మెరుస్తున్నాయి. కళ్ళు తెరుచుకొనే ఉన్నాడన్నమాట! అయితే నోటికి తెల్లగా ఏదో కట్టినట్లుంది. అంతలో లోపల నుండి టప్ టప్ అని శబ్దం వస్తున్నది. అతను తలతో ప్రక్కన అద్దం మీద కొడుతున్నాడు. అతనేదో ఇబ్బంది పడుతున్నట్లు నాకనిపించింది.

ధైర్యంగా వ్యాను వెనుకకు వెళ్ళి తలుపు తీయడానికి ప్రయత్నించాను. రావడం లేదు. లోపల నుండి అతను తీయడం లేదు. బహుశా తీసే పరిస్థితిలో

ఎదురు గాలి తాకిడి పెరిగింది. సన్నగా చినుకులు మొదలైనాయి. దూరంగా పెద్దపెద్ద మెరుపులు ఆ వెంటనే ఫెళఫెళా అని ఉరుములు. సూదులు గుచ్చినట్లుగా చినుకులు ముఖం మీద తాకుతున్నాయి. రోడ్డు మసక మసకగా మాత్రమే కనబడుతున్నది. నాలో శక్తంతా అయిపోయింది. బైకు స్టాండువేసి నిస్సహాయంగా చూస్తున్నాను. మళ్ళీ పెద్ద మెరుపు. ఆ కాంతిలో దూరంగా కనబడిన దృశ్యం చూసి ఆశ్చర్యపడ్డాను.



లేదనిపించింది. లోపల ఏమిటో జరిగుంటుంది.

వెంటనే పక్కనే ఉన్న బండరాయితో అద్దాన్ని పగులగొట్టి లోపల చెయ్యి పెట్టి తలుపుతీసాను. అక్కడ కూర్చొని ఉన్నది సుమారు పది సంవత్సరాలు వయసుల గల బాబు. స్కూలు డ్రస్సులో ఉన్నాడు. మూతికున్న ప్లాస్టర్‌ని తొలగించి "ఎవరు బాబు నువ్వు? ఎవరు నిన్నిలా కట్టేసారు?" అడిగాను. అతను ముందు నన్ను అదోలా చూసాడు. నేను అతని కట్లు విప్ప తీసాను. వెంటనే అతను పక్కనున్న బాటిల్‌లో నీళ్ళు గడగడా తాగి స్థిమితపడి తరువాత మాట్లాడటం మొదలుపెట్టాడు.

"అంకుల్ నా పేరు శరత్, నిన్న హైదరాబాదులో మా స్కూలు దగ్గర నుండి నన్ను ఎత్తుకొచ్చారు. నన్ను ఈ వ్యానులో ఎక్కడెక్కడో తిప్పుతున్నారు. మధ్యమధ్యలో మా నాన్నకి ఫోన్ చేసి డబ్బులడుగుతున్నారు.

రాత్రి ఈ వ్యాను ఇక్కడ చెడిపోయి ఆగిపోయింది. ఇందులో ఇద్దరున్నారు. వేరే వ్యాను తీసుకరమ్మని ఎవరికో ఫోన్ చేసారు. ఈ ఊరి దగ్గర కూడా మా కోసం పోలీసులు గాలిస్తున్నారని జాగ్రత్తగా ఉండమని తెల్లవారేలోపు వేరే వ్యాను తీసుకొని వచ్చేస్తామని వాళ్ళు చెప్పారు. ఇందులోనే కూర్చొని ఉంటే సడన్‌గా పోలీసులొస్తే దొరికిపోతామనుకొని నన్ను లోపల ఉంచి వాళ్ళు ఇక్కడే ఎక్కడో కాచుకొని ఉన్నారు. వ్యాను రాగానే నన్ను అందులో మరెక్కడికో తీసుకెళతారుట" అన్నాడు ఆయాసపడుతూ.

"నీకేం ఫరవాలేదు, నాతో రా! మనం వెంటనే ఇక్కడినుండి

**అంకుల్ నా పేరు శరత్, నిన్న హైదరాబాదులో మా స్కూలు దగ్గర నుండి నన్ను ఎత్తుకొచ్చారు. నన్ను ఈ వ్యానులో ఎక్కడెక్కడో తిప్పుతున్నారు. మధ్యమధ్యలో మా నాన్నకి ఫోన్ చేసి డబ్బులడుగుతున్నారు.**

వెళ్ళిపోదాం" అని అతన్ని పట్టుకొని బయటకు లాగే ప్రయత్నం చేస్తున్నాను.

నా భుజం మీద ఎవరిదో చెయ్యి పడింది. వెనకకు తిరిగి చూసేలోగా నన్ను అమాంతం లోపలికి తోసేసారు.

ఇద్దరు మనుషులు లోపలికెక్కి నన్ను రెండు పిడిగుద్దులు గుద్దారు. వాళ్ళు మాట్లాడటం లేదు. పైగా కళ్ళు మాత్రం కనబడేట్లు ముసుగు వేసుకున్నారు. ఆ బాలుని నన్ను కూడా తాళ్ళతో కట్టడం మొదలుపెట్టారు.

"ఆగండి! నన్నెందుకు కట్టేస్తున్నారు? నన్ను ఆ బాబును విడిచిపెట్టండి" అని అంటున్నా వినడం లేదు. వాళ్ళతో పెనుగులాడుతూనే ఉన్నాను. చీకటిలో ఏమి జరుగుతున్నదో తెలియడం లేదు. నా మీద చేతులు పడుతున్నాయ్. నేను వెనక్కి నెడుతూనే ఉన్నాను.

ఇంతలో మళ్ళీ మెరుపు. ఈసారి రెపరెపలాడుతూ వెలుతురు నిలిచింది. అంతా స్పష్టంగా కనబడుతున్నది, ఆశ్చర్యం! ఎదురుగా తెల్లటి గోడ! దానికి వేలాడుతూ వెంకట్రామా అండ్ కో కాలెండర్! పక్కనే హేంగర్‌కి తగిలిచ్చి ఉన్న నా నల్ల ప్యాంటు, గీతల షర్టు! స్పష్టంగా కనబడుతున్నాయి. పక్కకు తిరిగి చూస్తే పద్మ! నా చెయ్యి పట్టుకొని ఊపుతూ లీలగా మాట్లాడుతున్నది "ఇవాళేం జరిగింది? కిడ్నాపా? హత్యా? రాత్రి పడుకోబోయే ముందు టి.వీ.లో ఆ దిక్కుమాలిన క్రైం ప్రోగ్రాములు, దెయ్యం సినిమాలు చూడొద్దంటే వినరుకదా! అర్ధరాత్రి దాటితే చాలు అరుపులు, కేకలు. రోజూ ఇదొక అలవాటైపోయింది! ఖర్మ ఖర్మ!" అంటూ లైటు ఆపి పడుకుంది.

నాకు ఒళ్ళంతా చెమటలు పట్టాయి. అంతా అయోమయంగా ఉంది. మళ్ళీ లైటు వేసుకున్నాను.

# శశిరేఖ ప్రేమతత్వమే అర్థం కాలేదా!?

యిం(ఇం)ద్రవెల్లి రమేష్‌గారు 1 జూన్ 2008 ఆదివారం వార్త పుస్తకంలో "శశిరేఖ హృదయం తెలుసుకోలేని రంగనాయకమ్మ" అని ఒక వ్యాసం రాశారు. కాని అది చదివిన తరువాత అసలు చలంగారు శశిరేఖ ద్వారా చెప్పిన ప్రేమతత్వమే రమేష్‌గారికి అర్థం కాలేదేమోనని పిస్తోంది.

ఆ వ్యాసంలో ఆయన చెప్పిన వాక్యాలే చూడండి: "శశిరేఖ ప్రేమే ఆహారం. సౌందర్యమే ప్రాణం. సౌందర్యమే నీతి. శశిరేఖ కథపొడగునా అంతరాత్మ ప్రకారమే నడుచుకున్నది. లోకం దృష్టిలో ఎన్ని తప్పులు చేసినా ఎప్పుడూ పశ్చాత్తాపపడలేదు" ఇదే ఆమె బలం. ఇటువంటి మనిషికి ఉన్న "వేరే బలహీనత" ఏమిటి? దానినాధారంగా చేసుకొని సుందరరావు లోబరుచుకోవటం/బలాత్కరించటం ఏమిటి? తెలియటం లేదు. సుందరరావు వయొలిన్ విన్న దగ్గర నుంచి ఆమె సుందరరావుతో గడిపిన మరునాటి సంభాషణ వరకు, ఆ తరువాత కృష్ణారావుకు ఉత్తరం రాసేవరకూ రచయిత ఆమె మానసిక స్థితిని వర్ణిస్తూ, ఆమెలో కలిగిన మార్పును చెప్తూనే ఉన్నాడు. ఆ మానసిక సంఘర్షణ మొత్తంలో ఆమెకు కృష్ణారావు మీద ఉన్న జాలి, తన్ను అమితంగా ప్రేమించిన వ్యక్తి తను లేకపోతే దుఃఖిస్తాడేమోనన్న బాధే ఎక్కువగా కనపడుతుంది.

ఆమె సుందరరావుతో గడిపిన మరునాడు వారిద్దరి మధ్య జరిగిన సంభాషణలో వాక్యాలు చూడండి:

**ప్రతిస్పందన**

"నా సంగతంతే అనుకున్నారా? మీ మీద కృష్ణునికన్నా ఎక్కువ ప్రేమ కలిగి నన్ను బలవంతపరచినది కాని, లేకపోతేనా చిటికినవేలు తాకనిచ్చేదాన్నా మిమ్మల్ని? ఎప్పుడు మీదాన్నైనానో అప్పుడే కృష్ణుడు నా జీవితంలోంచి తొలగిపోయినాడు. ఇంక కృష్ణుడితో ఉండలేను. మిమ్మల్ని వదలలేను. కృష్ణుడితో ఉన్నా ఒకవేళ మిమ్మల్ని రానిస్తానా నా ప్రాణం ముందు పోవాలి కాని".

అట్లాగే సుందరరావుకు ఆమె మీద ప్రేమ పోయినను ఆమెకు పోలేదు అన్న దగ్గర వాక్యం చూడండి:

"శశిరేఖకు మాత్రము ఒకసారి పొడమిన ప్రేమ సుందరరావుపై పోలేదు. అతని ముఖమును, తెలివిని, శక్తిని చూచినపుడెల్ల ఆమె కాశ్చర్యము. అతని ధనము తనకు సమస్త సౌఖ్యములనిచ్చుచుండ ఆమెకు మిగుల గర్వం".

దీన్నిబట్టి సుందరరావుపై కలిగిన ప్రేమకు పరోక్షంగా అతని తెలివి ధన సంపాదన కారణమనిపించటం లేదు. అదేమాట రంగనాయకమ్మ గారంటే తప్పేమిటి?

కృష్ణారావు మీద సుందరరావుతో ఉన్నంతకాలం ప్రేమ పోలేదు అనుకున్నా మరి రామారావులోని ఆత్మీయతా సౌందర్యం చూసి అతన్ని ప్రేమించి, పెళ్లి చేసుకోవటానికి అతనితో వెళ్ళిపోయింది కదా. అక్కడ రామారావు లోబరుచుకోవటం కాని బలాత్కరించటం కాని లేవు కదా! అప్పటికైనా కృష్ణారావు మీద ప్రేమ పోయి రామారావు మీద ప్రేమ కలిగింది అనుకోవచ్చా?

కృష్ణారావు మీద శశిరేఖ ప్రేమ శాశ్వతమైనదీ అని నిరూపించటానికి తంటాలు పడుతున్న ఈ యిం(ఇం)ద్రవెల్లి రమేష్‌గారు, న్యాయమైన కారణాలు లేకపోతే ప్రేమనేది ఒక వ్యక్తిమీద శాశ్వతంగా నిలబడుతుంది అని చెప్పిందాన్ని తప్పు అంటామేమిటో అర్థం కావటం లేదు.

– ఎం.లక్ష్మి,
ఎస్.ఎన్.పురం, విజయవాడ